AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శుక్రవారం 14, మార్చి 2025 | సంపుటి : 15 సంచిక : 145 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily


BHUVI Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's to reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# "గాంధీ"తో బలమైన బంధం



- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం
- గాంధీ కుటుంబంతో నాకు మంచి అనుబంధం..
- దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు
- సీఎం రేవంత్‌రెడ్డి

మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

# డీలిమిటేషన్... లిమిటేషన్ ఫర్ సౌత్



- 22న జెఎసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకు ముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

వివరాలు 2లో..

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఎసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు.



# సభ మీ సొత్తు కాదు



స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు

అసెంబ్లీలో దుమారం

బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్

గందరగోళం మధ్య సభ 15 నిముషాలు వాయిదా

వార్త 2లో

# తొత్తులను పంపిస్తే బిజెపికి భవిత



ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

వారు బయటకుపోతే తప్ప రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు

రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

వార్త 2లో



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

2



ఉద్దేశపూర్వకంగా సస్పెండ్

2

మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ ఆరోపణ



సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు

వార్త 2లో

# 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.



# గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి

కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే

కాంగ్రెస్ పాలనలో చేసినన్ని పాలసీలు ఎవరూ చేయలే

సీఎం రేవంత్‌రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు.



2లో

# డీలిమిటేషన్... లిమిటేషన్ ఫర్ సౌత్

## 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం

### పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్

### తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ

### భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం

### ఢిల్లీలో వెల్లడించిన సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమవేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# “గాంధీ”తో బలమైన బంధం

## అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం

### గాంధీ కుటుంబంతో నాకు మంచి అనుబంధం..

### దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నుల వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సభ మీ సొత్తు కాదు

## స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు

### అసెంబ్లీలో దుమారం

### బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్

### గందరగోళం మధ్య సభ 15 నిముషాలు వాయిదా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ‘ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు‘ అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని అధికార పార్టీ సభ్యులు గట్టిగా డిమాండ్ చేసారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను 15 నిముషాలు వాయిదా వేశారు. అంతకుముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పుపడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు.రైతు భరోసా ఎప్పుడిచ్చారు,రుణమాఫీ ఎక్కడ చేశారు. ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు. గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్దాలు చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు.జగదీష్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దళితుడిని సీఎం చేస్తామని బీఆర్ఎస్ చేసిందా? మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిందా?ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పూర్తి చేసినవేనన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. మీరు పదేళ్లలో చేయలేనిది..తాము 14 నెలల్లో చేశామని కోమటిరెడ్డి అన్నారు.

# తొత్తులను పంపిస్తే బిజెపికి భవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్.

# గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి

### కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

### బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే

### కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

### సమావేశాలు ముగిసేవరకు వేటు

### జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు

### దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క

### ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్

### మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ ఆరోపణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

# సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ చేయూత

## -యూనియన్లకు అతీతంగా సేవలు : టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఖదీర్, శ్రీనివాసరెడ్డి సాగర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు చేయూతనిస్తోంది. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంటోంది. దీనిలో భాగంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రిపోర్టర్ తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తన ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన జర్నలిస్టు షేక్ రంజాన్ కుటుంబ సభ్యులను కూడా వారి స్వగ్రామానికి వెళ్లి పలుకరించారు. ఇద్దరు జర్నలిస్టుల కుటుంబాలకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



జర్నలిస్ట్ రంజాన్ కుటుంబానికి నిత్యావసరాలు చిరు ఆర్థిక సహాయం

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అకాల మృతి చెందిన జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఫెడరేషన్ నేతలు హామీ ఇచ్చారు. రంజాన్ భార్య నసీమా పిల్లలను పరామర్శించారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన రంజాన్ ఖమ్మంలో సూపర్ టీవీ ఛానల్ లో విధులు నిర్వహించేవారు.మూడు నెలల క్రితం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా ఆ కుటుంబం ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నిత్యావసర సరుకులు అందించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో కొత్త దుస్తుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ నేత ఖదీర్ చిరు ఆర్థిక సహాయం చేశారు. కన్నీరు మున్నీరవుతున్న రంజాన్ కుటుంబాన్ని ఓదార్చారు.ఎటువంటి సహాయం కావాలన్నా తమను సంప్రదించవచ్చు అని నేతల ఫోన్ నెంబర్లు ఇచ్చారు. యూనియన్లకు అతీతంగా తమ సామాజిక సేవలు ఉంటాయని ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పేర్కొన్నారు. రంజాన్ ఖమ్మంలో అక్రిడేటెడ్ జర్నలిస్ట్ గా పనిచేసిన దృష్ట్యా ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుటుంబానికి ఖమ్మంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రాధాన్యత ఇచ్చేలా చూస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు హామీ ఇచ్చారు. ఇరు కుటుంబాలను పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు సయ్యద్ ఖదీర్ దువ్వా సాగర్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మానుకొండ రవి కిరణ్( హెచ్ఎంటీవీ) కూరాకుల గోపి( జనం సాక్షి ) వెగినాటి మాధవరావు ( మనమే సాక్ష్యం)షేక్ సుభాన్ ( జనం సాక్షి)కొత్తా యాకేష్ ( జీ న్యూస్) కొమిరె వెంకటేశ్వర్లు ( వి5) షేక్ జానీ పాషా ( రూలింగ్ వన్) గరిడేపల్లి వెంకటేశ్వర్లు ( నవతెలంగాణ) తదితరులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లా టీడీపీ ఆఫీసు లో పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు గత 40 రోజుల నుండి పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో సుమారు రోజుకి 150 నుంచి 200 మందికి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కేతినేని హరీష్ చంద్ర తెలియజేసినారు. నిత్యం అన్నదానం చేయడం పేద ప్రజలకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా ఖమ్మం జిల్లా సెంటర్లోని ఇలా అన్నదానం చేయడం తన కర్తవ్యం అని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో తాలూరి నారాయణరావు చల్లగొండ్ల రమేష్ కొలికొండ మురళి సంపత్ కుమార్ చింత నిప్పు నాగేశ్వరరావు నరసింహారావు చావా నరేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ..

### టీ యస్ యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులుమేకల వీరబాబు యాదవ్



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో టీ యస్ యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల వీరబాబు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కి సంబంధించిన ప్యాడ్లు పెన్నులు మరియు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు మనో దేర్యం తో పరీక్షకు సిద్ధంగా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో టీ యస్ యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్, సందీప్ , యూత్ నాయకులు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా ఈ ఒక్కరోజు ఉపాధ్యాయుల అవతారం ఎత్తి తోటి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా పీఈటీలుగా, ఎంఈఓ, డీఈవోలుగా మారిన చిట్టిపొట్టి చిన్నారులు ఈరోజు మాకు అంకితమంటూ తమ రోజువారీ పాఠశాల కార్యక్రమాలను తమదైన శైలిలో నిర్వహించారు. విద్యార్థులు చేసిన ఈ సందడి విద్యార్థుల తల్లిదండ్రులు, చూపరులను ఆకట్టుకుంది. పాఠశాల విధి నిర్వహణలో రామ సైతం పాల్గొనడం తమకు ఆమిత సంతోషాన్ని అందించిందని విద్యార్థులు సంబరపడ్డారు. విద్యార్థులు అధికారులుగా , రాజకీయ నాయకులుగా , ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను చక్కగా పోషించరు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చెన్నోజు సాయితేజ ,డీఈవోగా పి వర్షిత , కలెక్టర్ గా ఈ భవ్య శ్రీ, ఎమ్మెల్యేగా ఐ సాయి ,విద్యాశాఖ మంత్రిగా ఆర్ శివశంకర్ విద్యార్థులు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్పర్సన్ పులగం సులోచన, ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి ,ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి, అంగన్వాడీ టీచర్ జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వేంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలో ని బి.కె.ఎన్క్లేవ్ కాలనీలోని శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 17వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవం 17వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో వారిని సత్కరించి స్వామి వారి ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మియపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, సత్యారెడ్డి, శంకర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, శరత్. సాంబశివరావు, కుమార్, రాయికోటి శ్రీకాంత్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో హెూళీ సంబురాల కోలాహలం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం హెూలీ సంబరాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు సహాజసిద్ధమైన రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేశారు. పాఠశాల మైదానంలో గన్నుల్లో రంగులు నింపి తమ స్నేహితులకు రంగులు పూస్తూ సరదా సరదాగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలంలో ప్రకృతి రమణీయతను సూచిస్తూ అనాదికాలం నుంచి హెూలీ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు.పురాణాల కాలంలో బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల వసంతంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో చలికాలం నుంచి వేసవి కాలానికి ప్రవేశిస్తున్న తరుణంలో సహజ సిద్ధమైన రంగులను పూసుకోవడం ద్వారా శరీరం కొత్త వాతావరణానికి అలవాటు పడే విధంగా పూర్వకాలం నుంచి హెూలీ సంబరాలు జరుపుకోవడం



సాంప్రదాయంగా వస్తున్నదని వివరించారు. తమ పాఠశాలలో హెూలీ పర్వదిన ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మనదేశ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు హెూలీ వేడుకలు ప్రతీకలు గా నిలుస్తున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న



ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వి విధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థా యిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## చందానగర్ సర్కిల్ ఆర్ పీ లకు ( రిజర్వ్ సోర్స్ కు) డ్రెస్ కోడ్ అందజేసిన బాలింగ్ గౌతమ్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో స్థానిక శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అరికపూడి గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్




మంజులరఘునాథ రెడ్డి కలిసి ఆర్.పీ.లకు చీరలు డ్రెస్ కోడ్ పంపిణీ చేశారు. అనంతరం మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ ఉషారాణి, సహలక్ష్మి గౌడ్,రుకుమిణి, వర్సెస్ లక్ష్మి,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ రఘునాథ్ రెడ్డి కరుణాకర్గౌడ్ లక్ష్మారెడ్డి పవన్ గౌడ్ మల్లేష్ గౌడ్, భగత్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, బల్లాల, సాయి, ముఖేందర్ రావు, ఆర్. పి పుష్ప, కళ్యాణి, ఆశా, సువర్ణ, ప్రవీణ్సుల్తానా, ప్రవ్రుతి, లత, పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

### ప్రియదర్శిని మేడి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



హెూలీ పండుగను పురస్కరించుకుని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హెూలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

రామాపురం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మందుల గోపి ఉపాధ్యక్షుడిగా భారీ వెంకట్ ప్రధాన కార్యదర్శిగా నేలమర్రి నవీన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ..సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలని అన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీని గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుత్కూరి వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రణబోతు రామిరెడ్డి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# స్టాక్ మార్కెట్‌లో 'దిద్దుబాటు' జరుగుతోందా?

## సంపాదకీయం...

**వాటాల అమ్మకాలు, కొనుగోళ్లలో ఎక్కువ లావాదేవీలు నడుస్తున్న 30 అతి పెద్ద కార్పొరేట్ కంపెనీల వాటాల విలువలు పెరగటం, తరగటాన్ని బట్టి బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజ్ (బిఎస్ఇ) ఇండెక్స్ ఎగుడు దిగుడులకు లోనవుతోంది. ఫైనాన్స్ పెట్టుబడు లకు ఆలవాలంగా నిలుస్తున్న బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజి 1986లో స్థాపించబడి 1991 తరువాత సరళీకరణ విధానాలు తీవ్రమయ్యే కొద్దీ స్టాక్ (షేర్లు) మార్కెట్ ప్రాబల్యం పెరిగింది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ఎగుమతులపై సుంకాలు పెంచుతానని ప్రకటించాడు. దీన్ని సాకుగా చూపించి ప్రభావిత కంపెనీల వాటాలను విదేశీ పెట్టుబడి సంస్థలు అమ్మకాలకు పాల్పడుతున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ అమ్మకాలకు పూనుకున్నపుడు, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ కొనుగోళ్లకు పూనుకుంటున్నాయి. మార్కెట్ ఇండెక్స్ అస్థిరత్వం బొంబాయి స్టాక్ మార్కెట్‌లో రిజిస్టరైన 5 వేలకు పైగా ఉన్న కంపెనీల వాటాల విలువపై కూడా పడుతోంది.2024 సంవత్సరం మొత్తం మీద విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.41 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.44 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి.**



అదే సమయంలో స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.34 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.29 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి. నికరంగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.3 లక్షల కోట్లు మేర ఎక్కువ అమ్మకాలు చేస్తే, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.5 లక్షల కోట్లు ఎక్కువ కొనుగోళ్లు చేశాయి. వెరసి షేర్ మార్కెట్‌ను స్వదేశీ పెట్టుబడులు నిలబెడుతున్నాయి. వీటిలో పెద్దదైన ఎల్.ఐ.సి. మ్యూచువల్ ఫండ్‌ను ఈ కర్తవ్య నిర్వహణకు పాలకులు ఉపయోగించుతున్నారు.2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.లక్షన్నర కోట్లు తరలివెళ్లాయి. వీటి వలన డాలరుకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ పడిపోతోంది. విదేశీ వాణిజ్య లోటు రూపాయి విలువ పడిపోవటంలో తన వంతు పాత్ర పోషిస్తోంది. రూపాయి-డాలరు స్పెక్యులేటివ్ ట్రేడింగ్ కూడా రూపాయి విలువపై ప్రభావం చూపిస్తోంది.సెప్టెంబరు 27న 85,571 పాయింట్లకు చేరిన తరువాత విదేశీ సంస్థాగత పెట్టుబడులు కొనుగోళ్లకు మించి అమ్మకాలు ఎక్కువ చేయటం మొదలుపెట్టి 2025 ఫిబ్రవరి ముగిసే నాటికి తారాస్థాయికి చేర్చాయి. విదేశీ సంస్థగత పెట్టుబడులు సరైన కారణాలు లేకుండానే అత్యధిక కొనుగోళ్లు చేసి వాటాల విలువను పెంచి తరువాత కాలంలో అమ్ముకున్నాయి. విదేశీ పెట్టుబడులు తమ లాభాలను బుక్ చేసుకుంటున్నాయి కాబట్టి ఎక్కువ అమ్మకాలు చేస్తున్నాయని ఆర్థికమంత్రి సీతారామన్ సాదాసీదాగా చెప్పారు. రూపాయి విలువ పడిపోవటంగానీ, వ్యక్తిగత మదుపుదార్లు నష్టపోవటంగానీ సాధారణ అంశంగా ఆమెకు కనిపించింది.1992లో హర్షద్ మెహతా, 2001లో కేతన్ పరేఖ్ కుంభకోణాలు స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. అక్రమ నిధులను స్టాక్‌మార్కెట్‌కు మళ్లించి వాటాలకు విలువలను పెంచి వాటిని అమ్ముకుని లాభాలు గడించారని వారిపై అభియోగం మోపబడింది. ఈ కుంభకోణాల వలన వాటాల విలువలు పెరిగి కార్పొరేట్ కంపెనీలు లాభపడ్డాయి. కుంభకోణాల నివారణకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని అపుడు చెప్పారు. కానీ ఇపుడు మార్కెట్‌ను కుదిపేస్తున్న స్పెక్యులేటివ్ ట్రేడింగ్ 'సెబీ' కి గానీ, ప్రభుత్వానికి గానీ తప్పిదంగా కనబడటం లేదు.అత్యధికంగా కొనుగోలు చేసి వాటాల విలువలను పెంచి వాటిని అధిక ధరలకు మరలా భారీగా విక్రయించి లాభాలు చేసుకోవటంతో పాటు మరలా తగ్గిన రేట్ల మీద షేర్లను కొనుగోలు చేయటం సాధారణంగా మారింది. తమ పెట్టుబడులతో మార్కెట్‌ను అతలాకుతలం చేసే గ్యాంబ్లింగ్ కొనసాగుతోంది. ఈ గ్యాంబ్లింగ్‌లో వ్యక్తిగత మదుపుదార్లు సమిధలవుతున్నారు.అధికంగా జరుగుతున్న లావాదేవీలపై పన్ను వేయటానికి కూడా నిరాకరించిన పాలకులు ఇపుడు చాలా అతి స్వల్పంగా పన్ను వసూలు చేస్తున్నారు. కొద్దిపాటి లావాదేవీల పన్ను స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌ను నివారించలేకపోతోంది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు మన ప్రభుత్వాలను బెదిరించిన సంఘటనలు ఉన్నాయి. అదివరలో ఒక కేంద్ర మంత్రి హుటాహుటిన ముంబాయి పోయి విదేశీ పెట్టుబడులను బతిమలాడినంత పని చేశారు. ఇటువంటి వాటి మీద ఆధారపడటం మన ఆర్థిక వ్యవస్థకు మంచి చేయలేదని అనుభవం చెబుతోంది.ఒకపుడు స్టాక్‌బ్రోకర్ల ద్వారా తమ వాటాల విలువలను అమితంగా పెంచుకునే ప్రయత్నం చేసిన కార్పొరేట్ కంపెనీలు ఇపుడు తమ పెట్టుబడులను షెల్ (డొల్ల) కంపెనీలకు బదలాయించి వాటి ద్వారా పెట్టుబడులు పెట్టిస్తున్నారు. తమ కంపెనీలు ఉత్పత్తి ద్వారా, సేవలు అందించటం ద్వారా లాభాలు గడించటంతో సరిపెట్టుకోకుండా, తమ వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతులకు పూనుకుంటున్నారు. 2023లో అదానీ కుంభకోణం స్టాక్ మార్కెట్లను పెద్ద కుదుపు కుదిపింది. అదానీ తన షెల్ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టించి తన వాటాల విలువలను పెంచుకునే విధంగా తారుమారు చేశారని యు.ఎస్ పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ అభియోగం.తమ దగ్గర ఉన్న పెట్టుబడులతో వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతి ఇప్పటికీ ఏదో ఒక రూపంలో కొనసాగుతోంది. స్పెక్యులేటివ్ ట్రేడింగ్ దీనికి ఆదరువుగా నిలుస్తోంది. అధికారికంగానే ఈ ప్రక్రియ కొనసాగుతోంది. 'సెబీ'కి స్పెక్యులేటివ్ ట్రేడింగ్ పట్ల ఎటువంటి అభ్యంతరం లేదు.2024 సెప్టెంబరు 27న ఇండెక్స్ అత్యధిక స్థాయిలో ఉన్న రోజున బిఎస్ఇలో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ. 478 లక్షల కోట్లకు చేరింది. ఆ తరువాతి 5 నెలలో 2025 ఫిబ్రవరి ఆఖరు నాటికి దానిలో నుండి రూ.94 లక్షల కోట్లు సంపద ఆవిరైంది. ఆవిరైందని చెప్పుకునే ఈ సంపద తిరిగి వచ్చిన తరువాత మరలా యథాతథ స్థితికి చేరుతుంది. ఈ పెరుగుదల కాలం గడిచే కొద్దీ జరుగుతూనే ఉంటుంది.ప్రభుత్వాల ఫైనాన్స్ పెట్టుబడులకు అనుకూలమైన నయా సరళీకరణ విధానాలు సామాన్య మదుపుదార్లను బలి చేస్తున్నాయి. బ్యాంకులు, పోస్టాఫీసులలో ప్రజల డిపాజిట్లపై ఇచ్చే వడ్డీలను తగ్గించి, షేర్ మార్కెట్ వైపు మళ్లించటం కొనసాగుతోంది. ఉద్యోగులు, కార్మికులకు చెందిన రూ.లక్షల కోట్ల పి.ఎఫ్, పెన్షన్ నిధులను న్యూ పెన్షన్ స్కీం లేదా కంట్రిబ్యూటరీ పి.ఎఫ్ పేరుతో జూదపూరిత షేర్ మార్కెట్‌కు పాలకులు తరలిస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల ఆర్థిక సంక్షోభాలు వచ్చినా వాటి ప్రభావం తీవ్రంగా స్టాక్ మార్కెట్‌పై పడుతోంది. పెన్షన్ నిధులు ఆవిరైపోయి పెన్షనర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు.స్వదేశీ, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడులకు, అంబానీ, అదానీ, బిర్లా, మహీంద్ర వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ఐక్యం కావాలి. తమ పొదుపు నిధులు స్టాక్ మార్కెట్‌లో స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌కు బలికాకుండా చూసుకోవాలి. సామాన్య ప్రజలను జూదాలకు బానిసలు చేసే విధానాలను వ్యతిరేకించాలి.

# కేతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### - ఇండ్లకు పన్నులసూలు చేస్తున్నారే తప్ప పట్టాలు లేవు పట్టాలు ఇవ్వాలి సిపిఐ(ఎం)

### - నాంపల్లి చంద్రమౌళి సిపిఎం మండల కార్యదర్శి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండలం లోని కేతెపల్లి,మేళ్ళవాయి, గ్రామాల్లో ప్రజా పోరు బాటలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గురువారం కేతేపల్లి,మేళ్ళవాయి, గ్రామాల్లో సర్వే కేతేపల్లి గ్రామంలో బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు తెలిపారు వృద్ధులు మండల కేంద్రానికి పోతే బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని వారన్నారు తక్షణమే దేవరకొండ డిపో మేనేజర్ స్పందించి కచ్చితంగా కేతేపల్లి గ్రామానికి బస్సులు వచ్చే విధంగా చూడాలని డిపో మేనేజర్ ని కలుస్తామని తెలిపారు. కేతపల్లి నుండి పస్నూరు వరకు తారు రోడ్డు నిర్మించాలని కేతపల్లి నుండి గట్లమల్లెపల్లి వరకు తారు రోడ్లు నిర్మిస్తే రవాణా వ్యవస్థ రాకపోకలకు మెరుగుపడుతుందని ఆయన అన్నారు మేళ్లవాయి గ్రామంలో సుమారు 20 ఏళ్ల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి ఆక్రమించుకున్న 120 ఇంటి ప్లాట్ల కు గతంలో ఇండ్లు నిర్మించుకున్నారు. దాని ద్వారా గ్రామ పంచాయతీ ఇంటి పన్ను వసూలు చేస్తున్నదే తప్ప ఇంటి పట్టాలు ఇవ్వడం అధికారులు మరిచారని తక్షణమే ఎనేమిద ఇండ్లకు అన్నిటికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని మెల్లవాయి నుండి తుమ్మలపల్లి వరకు తారు రోడ్డు వెయ్యాలి అధికారులు పరిశీలించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. గ్రామంలో రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వృద్ధులు కు పెన్షన్ రానివారికి ఇవ్వాలని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా నాలుగు గ్యారేంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని వారు తెలిపారు ఆయన తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పలేట్టి వెంకటయ్య సైదులు వెంకటయ్య సత్తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.



# బబ్బాకాన్ చెరువు నాలా కబ్జా పై హైడ్రా కమిషనర్ పరిశీలన..

### ప్రైమార్క్ అక్రమనిర్మాణాలను పరుశీలించి వివరాలు తెలుసుకున్న ఏ.వి రంగనాథ్..

### హై కోర్ట్ ఉత్తర్వుల ఆధారంగా పర్యటించినట్లు తెలిపిన హైడ్రా కమీషనర్..

### మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ కబ్జాపై ఆరాతీసిన హైడ్రా కమీషనర్ రంగనాథ్..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది లో బహదూరపల్లి బబ్బాకాన్ చెరువు నాలా కబ్జాపై హైడ్రా అధికారులు ఎట్టికెలకు నడుం బిగించారు,2023 జూన్, సెప్టెంబర్ లో కట్టుకాలువ కనుమరుగు అంటూ కొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు అప్పటి ఇరిగేషన్ డీఈ సురేష్,ఏఈ సారా,రెవెన్యూ ఆర్ ఐ భారతి పర్యటించి ప్రైమార్క్ నిర్మాణ సంస్థ బబ్బాకాన్ చెరువు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు తేల్చారు,సదరు నిర్మాణ సంస్థకు నోటీస్ లు జారీ చేసిన అధికారాలు చర్యలు తీసుకోవడంలో వెనకడువేయడంతో బాధితులు హై కోర్ట్ ను ఆశ్రయించారు,గ్రామ నక్ష ఆధారంగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ప్రైమార్క్ నిర్మాణదారుడు బబ్బాకాన్ చెరువు నాలాపై కబ్జా చేసినట్లు గుర్తించి సమస్యను పరిష్కరించాలంటూ 2025 ఫిబ్రవరి 5న హైడ్రా అధికారులకు హై కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది, కోర్టు ఉత్తర్వుల ఆధారంగా గురువారం బహదూరపల్లి బబ్బాజాన్ చెరువు పరిసరాలు,ప్రైమార్క్ నిర్మాణ సంస్థ చేపట్టిన కట్టుకాలువ కబ్జాను హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్ పరిశీలించాడు,ఇరిగేషన్,రెవెన్యూ,గ్రామస్తుల ద్వారా వివరాలు సేకరించిన కమీషనర్ కలిసి మాట్లాడుకొని వారంలోగా స్దమస్యను పరిష్కరించుకోవాలని సూచించాడు,ఈ సందర్భంగా హైడ్రా కమీషనర్ ఏ వి



రంగనాథ్ మాట్లాడుతూ అధికారుల సమన్వయ లోపంతో ఉద్దేశ పూర్వకంగా జరిగిన కబ్జా అన్నాడు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు,గ్రామస్తులు కలసి మాట్లాడుకోని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు తెలిపాడు,వారంలోగా సమస్య పరిస్కారం కాకపోతే గ్రామ నక్ష ఆధారంగా హైడ్రా పద్దతిలో సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందని నిర్మాణదారులను హెచ్చరించాడు..

### ఫంక్షన్ హాల్ కబ్జాపై కమీషనర్ ఆరా



బబ్బాకాన్ చెరువు ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ లను ఆక్రమించి సుమారు ఎకరం స్థలంలో మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ ను నిర్మించినట్లు హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో కబ్జాలపై ఆరా తీసాడు, కబ్జాలపై నివేదిక తయారు చేయాలని రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించాడు,బబ్బాకాన్ చెరువును కబ్జా చేసి అక్రమనిర్మాణాలు చేపట్టినట్లు తేలితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, కమర్షియల్ స్పేస్ కబ్జాపై ఉపేక్షించే ప్రశక్తేలేదన్నాడు.దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్, ఇరిగేషన్ ఏఈ స్వప్న,సర్వేయర్ రూప,హైడ్రా అధికారులు,రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

ఆట



# కెప్టెన్ వేటలో ఢిల్లీ..

## ముందు వరుసలో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్

**అక్షిత ప్రతినిధి :**




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన జట్టులో సభ్యులైన ఇద్దరు ఇండియన్ ప్లేయర్లలో ఒకరిని, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ గా ఎంచుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెలలోనే ముగిసిన ఈ మెగాటోర్నీలో భారత్ మూడోసారి ఈ కప్పును కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఢిల్లీ బృందంలో ఉన్న కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ పేర్లు కెప్టెన్సీ చర్చలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. రాహుల్.. సీనియర్ వికెట్ కీపర్, టాపార్డర్ బ్యాటర్ కాగా, స్టార్ ఆల్ రౌండర్ గా అక్షర్ పటేల్ గుర్తింపు పొందాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం చూస్తోంది. మెగాటోర్నీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. త్వరలోనే సారథిని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మెగాటోర్నీలో ఇద్దరికి అపార అనుభవం ఉండటం ప్లస్ పాయింట్. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపే అవకాశముంది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇక రాహుల్ బ్యాటర్ గా అద్భుతంగా ఆడుతున్నప్పటికీ, అతనికి ఎక్కువ పర్సనల్ మైల్ స్టోన్స్ పై దృష్టి పెట్టి ఆడతాడనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఓపెనర్ గా పవర్ ప్లేలో నెమ్మదిగా ఆడటంపై కూడా అసంతృప్తి ఉంది. ఇక బ్యాటర్ గా కన్సిస్టెంట్ గా రాణిస్తున్నాడు. 2018-2024 వరకు ఏడు సీజన్లలో ఆరుసార్లు 500 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగుసార్లు 600ం పరుగులు సాధించిన చరిత్ర ఉంది. 2023లో గాయం కారణంగా మాత్రమే 250ం పరుగులు మాత్రమే సాధించాడు. అయితే జట్టు కన్నా ఆరెంజ్ క్యాప్ సాధించడం కోసమే ఆడతాడనే అపవాదు రాహుల్ పై ఉంది. ఇక తనకు కెప్టెన్సీ అనుభవం కూడా బాగానే ఉంది. పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కు నాయకత్వం వహించాడు. రెండు సీజన్లలో లక్నోను ప్లే ఆఫ్స్ కు చేర్చాడు. అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, రాహుల్ వైపే మొగ్గు చూపించే అవకాశముంది. జట్టు ఐపీఎల్ సన్నాహకాలు ప్రారంభమవుతున్నాయి. ఈనెల 17 నుంచి ఆటగాళ్లు టీమ్ తో కలవడం ప్రారంభమవుతుంది. ఆలోగా కెప్టెన్సీ నిర్ణయాన్ని ఫ్రాంచైజీ ప్రకటించే అవకాశముంది. అయితే ఈ టీమ్ స్క్వాడ్ రిత్యా విదేశీ ఆటగాళ్లను కెప్టెన్లుగా తీసుకునే అవకాశం ఉంది.

# ఫైనల్ మ్యాచ్ రికార్డ్ స్థాయి వ్యూవర్‌షిప్

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్- న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది. ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారీ ప్రేక్షకాదరణ దక్కింది. కోట్ల మంది చూసే అవకాశం వచ్చింది. భారత్- ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధిక సబ్‌స్క్రిప్షన్లను సాధించాం' అని సబ్‌స్క్రిప్షన్ల గురించి? కిరణ్ వెల్లడించారు. హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచే 38 శాతం లైవ్ స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చినట్లు ఇంకో ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయి. తొలిసారి ఐసీసీ ఈవెంట్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసిన జియో హాట్‌స్టార్ 9 ప్రాంతీయ భాషల్లో కామెంటేటరీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం

**అక్షిత ప్రతినిధి :**

ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

## మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా
## 3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం
## రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

### 2027కల్లా 10 శాతం..

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

### మరికొన్నింటిలో..

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

### నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

## ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

## గంగుల రాజిరెడ్డి ఘన నివాళి



రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొండ మల్లేష్ గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించారు. వీరి వెంట సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, నిదానపల్లి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి,గోదాసు పృథ్వీరాజ్, కొండ బుచ్చిబాబు, జెల్లా వెంకటేష్, రామిని రమేష్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్ తదితరులు అన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డిని కలిసినవ్యవసాయమార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్



సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాసు గుప్త ఇటీవల నియామకమై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భముగా గట్టు శ్రీనివాస్ గుప్త కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ వుల్ల, వెలుగు వెంకన్న, రమణారెడ్డి, సైదిరెడ్డి, కరుణాకర్, వీరమల్లు, రమేష్ నాయుడు, ధర్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కెసిఆర్ కుమార్తె కవిత పుట్టినరోజు వేడుకలు



చింతలపాలెం అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కుమార్తె కవిత పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వృద్ధులకి బ్రెడ్ ప్యాకెట్లు పంచడం జరిగిందిఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, ఉసిరికాయల వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మోర్తాలనాగిరెడ్డి ,హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోడేటి మహత్య0, శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ చింతలచెరువు వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి శివ రెడ్డి, పేరుపొంగు శ్రీను, షేక్ ఖాదర్ బాబా ఎ,ర్రబోలు వెంకటప్పారెడ్డి, పరిమి వెంకటేశ్వర్లు, , లతీపు షేక్ ఇమ్రాన్ ,గ్రామ యూత్ అధ్యక్షులు పవన్, మండల యూత్ నాయకులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు 12 కేంద్రాలు

### 2,750 మంది విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు చేరిన ప్రశ్న పత్రాలు



మిర్యాలగూడ, మార్చి 13 అక్షిత ప్రతినిధి :

పది పరీక్షలకు సర్వం సన్నద్ధమైంది. ఇప్పటికే పరీక్ష కేంద్రాలు, సిబ్బంది అన్ని విధాలుగా సన్నద్ధమయ్యారు. పరీక్షా పత్రాలు పోలీస్ స్టేషన్ లకు చేరాయి. మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షలకు 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, కస్టోడియన్ గుడిపాటి కోటయ్య తెలిపారు. పది పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పరీక్షలకు హాజరై విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. పకడ్బందీ ఏర్పాటుల నడుమ సీసీ కెమెరాలు నిఘాలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2750 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 240 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బకాల్వాడ జడ్పి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్పిఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీచైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.

### పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు....

ఈనెల 21నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షల ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ టౌన్ టు పోలీస్ స్టేషన్ లో మండల విద్యాధికారి బాలునాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సిఎస్, డిఓల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీల్ చేయడం జరిగిందన్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకు పాదయాత్ర

### టీఎస్ జెఏ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా పాదయాత్ర

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి



హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

హుజూర్ నగర్ పట్టణం టౌన్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి హాజరై జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ టీ యస్ జె ఏ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా ఏప్రిల్ నెలలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టుల సంక్షేమం కోరుకునే ఇతర జర్నలిస్ట్ యూనియన్ లో అన్ని వర్గాలు ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు ఇతర పార్టీలు మా ఉద్యమానికి సహకరిస్తూ మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. అదేవిధంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలో టీఎస్ జెఏ హుజూర్ నగర్ నియోజకవర్గ కమిటీ మెంబర్లకు ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టి గుండ్ల రాము,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బరిగెల విజయ్ కుమార్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిలక సైదులు, నియోజకవర్గ అధ్యక్షులు అల్వాల రవి, నియోజకవర్గ గౌరవ సలహాదారులు బరిగెల వీరయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్లె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురించే ఆశల పల్లకితో హోళీ

### అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలి

### మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. హోలీ నేపథ్యంలో పల్లెల్లో వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటాపాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ కేరింతలతో సాగే హోలీ.. మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని అందిస్తుందని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ నేతృత్వంలోని కేసీఆర్ సర్కార్ చేపట్టిన ప్రగతి కార్యాచరణ.. తెలంగాణలోని దళిత, బహుజన, సకలజనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని నల్లమోతు సిద్దార్థ తెలిపారు.



## నూతన ఎమ్మెల్సీ దాసోజుకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలికి నూతనంగా ఎన్నికైన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత గురువారం సాయంత్రం శ్రవణ్ తెలంగాణ భవన్ చేరుకున్న సందర్భంలో ఎంపీ రవిచంద్ర ఆయన్ను ఆలింగనం చేసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.



## జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతకరం

స్పీకర్‌ను అవమానించారంటూ ఆందోళన

క్షమాపణలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సభ మీ సొంతం కాదంటూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటీ అయ్యారు. జగదీష్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు. నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# మాటల మర్మం ఏమిటో?



అచ్చ తెలుగందం శ్రీలీల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తూ కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. అయితే అరంగేట్రం చిత్రంతోనే ఈ భామ బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా 'ఐఫా' వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు డేటింగ్ వార్తలు నిజమనే భావన కలిగించేలా ఉన్నాయి.





# పార్కింగ్ కోసం 30కోట్లు

నాటి యువతరం కలలరాణి కాజోల్ ఇప్పుడు బీ టౌన్‌లో చర్చనీయాంశంగా నిలిచారు. తన అయిదు కార్ల పార్కింగ్ కోసం 30కోట్లతో ఆమె ఓ స్థలాన్ని కొనుగోలు చేయటమే ఈ చర్చకు ప్రధాన కారణం. బాలీవుడ్ కథనాల ప్రకారం భారత్ రియాలిటీ వెంచర్స్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి 4వేల 365 గజాల రిటైల్ స్తలాన్ని, గజానికి 65వేల 940 రూపాయలు చెల్లించి కాజోల్ కొనుగోలు చేశారట. అది కూడా కేవలం తన అయిదు కార్ల పార్కింగ్ కోసం. ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. సినీ వర్గాల్లో అయితే.. చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కాజోల్ పలు వెబ్ సిరీస్‌లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'మా' అనే సినిమా జూన్ 7న విడుదల కానుంది.

# ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ

పైకి కనిపించేంత అందంగా సినిమా తారల జీవితాలుండవు అనేది దగ్గరగా చూసే వారికే తెలుస్తుంది. ఒక్కసారి సినిమాకు సైన్ చేశాక.. పారితోషికం అందుకున్నాక.. ఇక ఆ సినిమాకోసం ఎంతైనా కష్టపడాల్సిందే. పాత్రలో ప్రాణం పోసేందుకు ఎంతకైనా తెగించాల్సిందే. అందులో హీరోయిన్లేం మినహాయింపు కాదు. గర్భం దాల్చి కూడా యాక్షన్ సన్నివేశాల్లో నటించిన కథానాయికలు ఉన్నారు. అందుకు ఉదాహరణే దీపికా పదుకొణ్, అలియాభట్. నిండు గర్భంతో సినిమా ప్రమోషన్స్‌కు కూడా వారు హాజరైన విషయం తెలిసిందే. ప్రస్తుతం వారినే అనుసరిస్తున్నది మరో బాలీవుడ్ భామ కియారా అద్వానీ. ప్రస్తుతం కైరా గర్భవతి. కానీ విశ్రాంతి తీసుకునే పరిస్థితి లేదు. ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి 'వార్ 2' కాగా, రెండోది కన్నడ సినిమా 'టాక్సిక్'. రెండూ భారీ మాస్ సినిమాలే.





# నయనతారపై కోటి రూపాయల దావా

'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' డాక్యుమెంటరీ విషయంలో అగ్ర తారలు ధనుష్, నయనతార మధ్య తలెత్తిన కాపీరైట్ వివాదం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. భర్త విఘ్నేష్‌శివన్‌తో కలిసి నయనతార ఈ కేసును ఎదుర్కొంటున్నది. ఆ డాక్యుమెంటరీలో తాను నిర్మించిన 'నానుమ్ రౌడీదాన్' సినిమా తాలూకు బిహైండ్ ది సీన్స్ విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ కొద్ది మాసాల క్రితం చెన్నై కోర్టులో కేసు వేసిన విషయం తెలిసిందే. నవంబర్‌లో ఈ డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఆ సమయంలో డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌ను నిలిపివేయాలని ధనుష్ చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది.

# హత్య చేసిందెవరు?

రుషి కిరణ్, శ్వేత, రూప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది సస్పెక్ట్'. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కిరణ్ కుమార్ నిర్మించారు. ఈ నెల 21న విడుదలకానుంది. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశమిదని, ఓ అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో జరిగే సంఘటనలు ఉత్కంఠను పంచుతాయని దర్శకుడు తెలిపారు. అంతా కొత్తవాట్కళ్లైనా మంచి నటనను కనబరిచారని నిర్మాత కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శివ యాదవ్, రజిత, మృణాల్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: రాఘవేంద్ర, సంగీతం: ప్రజ్వల్ క్రిష్, రచన-దర్శకత్వం: రాధాకృష్ణ.



# తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

## ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్

హైదరాబాద్,

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

# డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి కి మాతృవియోగం

## కొమ్మూరిని పరామర్శించిన పలువురు నాయకులు



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, తన తల్లి సత్తవ్వ (85) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గంలో ని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట మండలాలకు చెందిన కాంగ్రెస్, సిపిఐ మరియు బిఆర్ఎస్, సిపిఎం, తదితర పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు, అధికారులు గురువారం కొమ్మూరి ప్రతాపరెడ్డి తన నర్సాయపల్లి గ్రామంలోని స్వగృహం నందు పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# సంప్రదాయ రంగులు ఆరోగ్యకరం

## సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

## ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు

## మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

## హుజూర్ నగర్ సిఐ జి చరమంద రాజు

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :



హెూలీ పండుగ సందర్భంగా హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని యువత ఆదర్శంగా ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి సీఐ సూచించారు.

# అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలి

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెూలీ పండుగ స్వాగతం పలుకుతుందని అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెూలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. హెూలీ నేపథ్యంలో పల్లెల్లో వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటాపాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ కేరింతలతో సాగే హెూలీ.. మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని అందిస్తుందని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ నేతృత్వంలోని కేసీఆర్ సర్కార్ చేపట్టిన ప్రగతి కార్యాచరణ.. తెలంగాణలోని దళిత, బహుజన, సకలజనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని భాస్కర్ రావు తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్యాన్ని పట్టించుకోండి





## అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు -డిప్యూటీ సీయంతో టీయూడబ్ల్యూజే సానుకూలంగా స్పందించిన భట్టి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది. గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారాని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్స్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...






## జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్టాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని



కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 14 మార్చి 2025 | పేజీలు : 8

## 17, 18న అంగన్వాడీల 48 గంటల సమ్మె



వార్త 8లో

# స్వచ్ఛ శక్తితో ఆర్థిక ఉన్నతి

**మహిళలకు సోలార్ ప్లాంట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

వార్త 2లో





## ఇబ్రహీంపట్నం కట్టపై మొల్ల మాంబ విగ్రహ ప్రతిష్ట

వార్త 8లో



## ఖమ్మంలో ఘనంగా కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు

వార్త 8లో

## లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**శాలిగౌరారం మార్చి 13 అక్షిత న్యూస్ :**

గ్రామీణా ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం తహసీల్దార్ పి.యాదగిరి అన్నారు. గురువారం శాలిగౌరారం మండలం వంగమర్తి...మిగతా 2లో

## పాలిటెక్నిక్ లెక్చరర్‌గా బట్ట దేవిశ్రీ, జూనియర్ లెక్చరర్‌గా అశ్విని కుమార్

**సీఎం చేతుల మీదుగా నియమాక పత్రం అందుకున్న దేవిశ్రీ**





## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

వార్త 8లో

# స్వచ్ఛ శక్తితో ఆర్థిక ఉన్నతి

## మహిళలకు సోలార్ ప్లాంట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోలార్ యూనిట్లను జాగ్రత్తగా పర్యవేక్షణ చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చున్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాములలో ఏర్పాటుచేసిన కట్టంగూరు స్వచ్ఛ శక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లను అయిటిపాముల స్వయం సహాయక మహిళా సంఘాలు గ్రామంలో నెలకొల్పడం జరిగింది. ఇందుకు సంబంధించి సుమారు 50 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది. దీని ద్వారా అయిటిపాముల గ్రామంలో సుమారు 50 గృహాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోగా, వారు ఉత్పత్తి చేస్తున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వస్తున్న ఆదాయం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్లలోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి తదితరాంశాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట కట్టంగూరు రైతు ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, స్వచ్ఛ శక్తి కేంద్రం ప్రతినిధి సుధాకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఉన్నారు.కాగా విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై పండ్లు, పూలు మొక్కల తక్కువ ధరలో రైతులకు, ప్రజలకు సరఫరా చేసేందుకు గాను నర్సరీ పెంచేందుకు స్థలాన్ని ఏర్పాటు ఇవ్వాలని నరసింహ రెడ్డి కోరగా అవసరమైన స్థలాన్ని చూడాలని ఆమె తహసిల్దార్ ను ఆదేశించారు.

# ఖమ్మం లో కార్పెంటర్ల బంద్ పోస్టర్లు ఆవిష్కరణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో మూడు యూనియన్ల కార్పెంటర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 17 సోమవారం నుండి 26 బుధవారం వరకు జరిగే బందు కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఖమ్మం నగరంలో కార్పెంటర్ వృత్తిలో కొనసాగుతున్నటువంటి మేస్త్రీలు గత కొంతకాలంగా ఎలాంటి ఎదుగూ బొదుగూ లేకుండా ఉన్నారని దీనికి కారణం వర్కర్ల రేట్లు విపరీతంగా పెరిగినవి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి.వృత్తికి సంబంధించిన మిషనరీ పరికరాల రేట్లు మనకు అందుబాటులో లేకుండా పెరిగాయి.చేస్తున్నటువంటి పనికి సంబంధించిన మెటీరియల్ రేట్లు కూడా చుక్కల్లో ఉన్నాయి యజమానుల దగ్గర మాత్రం ఎన్నో ఏండ్ల క్రితం ఉన్నటువంటి రేట్లతోనే కొనసాగుతున్నాం.కరోనా వచ్చిన దగ్గరినుండి చూస్తే ఇవాళ ప్రతీదానికీ రేట్లు పెరిగాయి కానీ వృత్తికి సంబంధించిన గత కొన్ని సంవత్సరాలుగా రేట్లు పెరగలేదు.పెరగకపోగా ఉన్న రేట్లనే ఇంకా తగ్గించి ఇస్తున్నారు.మెటీరియల్ కి ఎంత రేటైనా పెట్టి కొంటున్నారు. కార్పెంటర్ల దగ్గరికి వచ్చేసరికి సరైన రేటు ఇవ్వడం లేదు.శ్రమ ఎంత దోపిడీ జరుగుతుందో గ్రహించి ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నగరంలో ఉన్నటువంటి కార్పెంటర్స్ సంఘాలన్నీ కూడా ఒక తాటిపైకి వచ్చి జెఎసిగా ఏర్పడి వృత్తికి సంబంధించిన రేట్లని పెంచాలని కలిసికట్టుగా నిర్ణయించారు.దాని పర్యవసానమే ఈ బందు కార్యక్రమం అని అన్నారు. దీనికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మిక సోదరులు సైతం మద్దతిస్తున్నారు.ఇది చాలా మంచి పరిణామం.అన్ని సంఘాల కలయికతో ఏర్పడినటువంటి ఈ జెఎసి పిలుపునందుకుని ఖమ్మం నగరంలోని ప్రతీ కార్పెంటర్ సోదరుడు ఈ బందులో పాల్గొని జయప్రదం చేసి మన హక్కులను కాపాడుకుందమన్నారు.వృత్తి రేట్లను పెంచుకుందాం.మన జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకుందాం.మన కుటుంబాల ఉన్నతికీ మన పిల్లల భవిష్యత్తు అభివృద్ధికి బాటలు వేసుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ బందును ఉల్లంఘించిన వారికి రూ? 10,000/–లు వరకు జరిమానా తోపాటుగా తగు చర్యలు తీసుకొనబడును తెలిపారు . కార్పెంటర్స్ ఇబ్బందులు బాధలు అర్థం చేసుకుని యజమానులు బిల్డర్స్ తోటి కార్పెంటర్లు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ల జేఏసీ ఖమ్మం కన్వీనర్ బాణాల చిన్న వీరబ్రహ్మాచారి కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీరబ్రహ్మాచారి ప్రధాన కార్యదర్శి సోమా నాగరాజు కుమార్ కార్పెంటర్ మేస్త్రీలు వర్కర్స్ యూనియన్ ఖమ్మం అధ్యక్షులు దోనోజు పాపాచారి ప్రధాన కార్యదర్శి దిగజర్ల వెంకన్న ది ఖమ్మం నగర కార్పెంటర్స్ దూగోడ మిషన్స్ వర్కర్స్ యూనియన్స్ అధ్యక్షులు దోనోజు శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి సండూరి నాగాచారి తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను తహసీల్దార్ యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్య పరీక్షలకై గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లడానికి ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు డాక్టర్లను ఇంటి ముందుకు వచ్చి ఉచిత వైద్య సేవలతో పాటు మందులు ఇచ్చి ఆపరేషన్ లు చేయించడం ప్రజల అదృష్టమన్నారు. పేద ప్రజలకు మరింత గా సేవలు అంది%శీ%చడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.దాదాపు 120 మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలు, మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,క్లబ్ ప్రతినిధి దునక వెంకన్న, పంచాయితీ కార్యదర్శి దేవేందర్, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ బాణాల వీరేంద్రాచారి, కంటి డాక్టర్ స్వాతి, ప్రోగ్రాం ఇంచార్జ్, దాత పోలేపాక వెంకటనర్స్,నాయకులు సకినాల నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ లెక్చరర్ గా బట్ట దేవిశ్రీ, జూనియర్ లెక్చరర్ గా అశ్విని కుమార్

**సీఎంచేతులమీదుగా నియమాక పత్రం అందుకున్న దేవిశ్రీ**

**శాలిగౌరారం మార్చి 13 అక్షిత న్యూస్ :**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన బట్ట వెంకన్న –రేణుక దంపతుల కూతురు బట్ట దేవిశ్రీ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. గ్రేటర్ హైదరాబాద్ లో జూనియర్ అసిస్టెంట్, జెన్కో లో ఏఈగా, పాలిటెక్నిక్ లెక్చరర్ గా ఉద్యోగాలు సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. చివరికి పాలిటెక్నిక్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించింది. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి తో పాలిటెక్నిక్ లెక్చరర్ గా నియామకం పత్రం తీసుకుంది.శాలిగౌరారం మండల బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల అశ్విని కుమార్ కూడా జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు హైదరాబాదులోని రవీంద్రభారతిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇరువురు నియామక పత్రం అందుకొని హైదరాబాద్ తార్నాకలో పాలిటెక్నిక్ లో,అశ్విన్ కుమార్ వికారాబాద్ జూనియర్ కాలేజీలో విధుల్లో చేరారు. ఉపాధ్యాయులు ,గ్రామస్తులు వీరికి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని మంత్రి పొన్నం కు వినతి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు సుల్తాన్ యాదగిరి సెక్రెటరి జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోశాధికారి చంద్రన్న ప్రసాద్ మహిళా చైర్మన్ కోతి మాధవి డోలక్ యాదగిరి కల్చరల్ యాదగిరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# చావా చలన చిత్రాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



ఛత్రపతి శివాజీ చరిత్ర ఆధారంగా నిర్మించిన 'చావా' చలనచిత్రాన్ని, సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని వీరభద్ర కళామందిరిలో గురువారం బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో (చావా) ఉచిత సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంటు ఇన్చార్జి, బీజేపీ రాష్ట్ర నాయకులు కెవిఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. మొదట ఆయన బిజెపి ముఖ్య నాయకులతో కలిసి చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేస్తూ, మరాఠా నాయకుడు చూపిన ధైర్యం దేశభక్తి న్యాయం విలువలను సమర్థిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన థియేటర్లో చావా సినిమాను వీక్షించారు. ఈ సినిమా చూసేందుకు చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల బిజెపి నాయకులతోపాటు ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు.

# చేర్యాల మున్సిపల్ కోర్టుకు హాజరైన నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**




చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలం పరిరక్షణ కోసం జరిగిన పోరాటంలో అఖిలపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు, గురువారం చేర్యాల మున్సిఫ్ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు అఖిలపక్షం జేఏసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలం, పశువుల సంతను కబ్జా చేసి బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించి అక్రమించడంతో, ముత్తడి స్థల పరిరక్షణ కోసం చేర్యాల అఖిలపక్ష నాయకులు పోరాడి ఫెన్సింగ్ ను తొలగించి స్థలాన్ని కబ్జా నుంచి కాపాడిన చేర్యాల ప్రాంత ఉద్యమకారులపై అక్రమంగా కేసులు నమోదు చేశారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులకు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, సిపిఐ అందె అశోక్, టిడిపి ఒగ్గు రాజు, మరియు బోయిని మల్లేశం, బుట్టి నర్సింహులు హాజరయ్యారు.

# విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు

## డీపీ స్క్వాడ్ డీ ఈ స్వామి

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



హుజూర్ నగర్ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డీపీ స్క్వాడ్ డి ఈ స్వామి అన్నారు.గురువారం డీపీ స్క్వాడ్ డీ.ఈ స్వామి సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అధికారుల సంయుక్తంగా హుజూర్నగర్,గోపాలపురం గ్రామంలలో ఇటుక బట్టిలలో వినియోగించే విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై నిర్వహకులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ చొరికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది ఉపేందర్,కరెంట్ లైన్ ఇన్స్పెటర్ బ్రహ్మం, ఏల్ఏం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అందని రెమినరేషన్

## దేవిడ్ రామ్ ట్రూ టీచర్ కోయిలేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఏన్యుమరేటర్స్ కు ఇవ్వవలసిన రెమినారేషను ఇప్పటివరకు ఇవ్వలేదు మండల తాహసిల్దార్ల అకౌంట్లోకి డబ్బులు వేస్తామని ప్రకటనలు అయితే ఇచ్చారు కానీ ఫీల్డ్ లో పనిచేసిన వారికి ఒక్క రూపాయి కూడా ఇప్పటికీ అందలేదు ప్రతి ఒక్కరూ ఇంకెప్పుడూ ఈ డబ్బులు వస్తాయి అసలు వస్తాయా రావా అని ఒకరికి ఒకరు మదనపడుతూ ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆలోచించి ఇవ్వాల్సిన డబ్బులను సర్వే నిర్వహించిన వాళ్ళ ఏన్యుమరేటర్స్ ఎకౌంట్లోకి ఇవ్వాలని టూ టీచర్స్ కోయిలేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పిఎస్ఆర్ దేవిడ్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు:




## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హోళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు.

# మల్కాజ్ గిరి ఎంపీ ని కలిసిన మండల బిజెపి నాయకులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి బిజెపి మండల నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ దిక్సూచి మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెలరాజేందర్ షామీర్ పేట లోని ఎంపీ నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి వారి ఆశీస్సులు అందుకున్న భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా రథసారథి జనగామ జిల్లా నూతన అధ్యక్షులు శ్రీ సౌద రమేష్, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాగాల నవీన్ రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు, మద్దూరు మండలాధ్యక్షులు మోకు ఉదయ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ తీర్చిదిద్దాలి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోరారు. గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ప్రసవానంతరం వివిధ కారణాలవల్ల శిశువులు చనిపోవడాన్ని తగ్గించాలని, ఇందుకు వైద్య ఆరోగ్యశాఖతోపాటు, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. అవగాహనలోపం, మూఢనమ్మకాలు, సకాలంలో వైద్యం అందకపోవడం తదితర కారణాలవల్ల శిశువులు చనిపోవడానికి వీలులేదని, సాధ్యమైనంతవరకు వారిని బ్రతికించేందుకు ఆశలు, ఏఎన్ఎం లతో సహా, డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో మహిళ గర్భం దాల్చినప్పటి నుండి వారి ఆరోగ్యంతో పాటు, పుట్టబోయే శిశువు ఆరోగ్యం పట్ల ,పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేయాలని, పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం ,పాలు ఎలా పట్టించాలో, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టంగా తెలియజేసె బాధ్యత ఆశ, ఏ ఎన్ ఎం ల పై ఉందని అన్నారు. అన్నిపీ హెచ్ సి లు,సబ్ సెంటర్లలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. శిశువు పుట్టిన తర్వాత 42 రోజుల వరకు గమనిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే డాక్టర్ దగ్గరికి వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్లే కాకుండా శిశువు తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు శిశువును చూసిన వెంటనే వారికి ఉండే అనారోగ్యాన్ని గుర్తుపట్టే విధంగా వారిలో అవగాహన కల్పించాలని చెప్పారు. శిశువు ప్రాథమిక ఆరోగ్యం గురించి ఆలోచించాలని, బేబీని కాపాడే విషయంలో తల్లి, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. డాక్టర్లు ప్రతినెల వారి పరిధిలో రెండుసార్లు ఆశ ,ఏఎన్ఎం లతో సమావేశం ఏర్పాటు చేసి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్, డాక్టర్ వసుందర, డాక్టర్ స్వరూప ,డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ లు, ప్రాజెక్ట్ అధికారులు, తదితరులు, ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ఘనంగా తెలంగాణ బతుకమ్మ కవిత పుట్టినరోజు వేడుకలు...





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ బతుకమ్మ, రుద్రమదేవి గా ప్రపంచానికి తెలంగాణ మహిళా శక్తి గొప్పదనాన్ని చాటిన వనిత ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, మారబోయిన రవి మరియు శేరిలింగంపల్లి సీనియర్ నాయకలు మహిళా కార్య కర్తలు కేక్ కట్టింగ్ చేసి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# నూతనంగావచ్చిన ఎమ్మార్వో ను సన్మానించిన సిపిఎం పార్టీ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని నూతన గా బదిలీపై వచ్చిన తాసిల్దార్ శ్రీ దివ్యను సిపిఎం కొమరవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద స్వీట్ తినిపించిన అనంతరం మండలంలోని గ్రామాల్లో పలు ప్రజా సమస్యలను సిపిఎం బృందం తాసిల్దార్ కు తెలపడం జరిగింది.వారువిన్న అనంతరం తన విధి నిర్వహణలో నీతిగా నిజాయితీగా ప్రతి ఒక్కభూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.ఈ




కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగే కృష్ణారెడ్డి, మత్స్యకారుల సంఘం జిల్లా డి ఫ్ సి స్ డైరెక్టర్ తేలు ఇస్తారి, కే వి పి స్ జిల్లా అధ్యక్షుడు బక్కిలి బాలకిషన్, సిపిఎం మండల నాయకులు తాడూరు మల్లేశం,నీల బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత సామరస్యం పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ పండుగ సందర్బంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.



# ముత్యాలమ్మ బొడ్రాయిని దర్శించుకున్న అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

అక్షిత న్యూస్ అనంతగిరి

అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో గురువారం నాభిశిలా బొడ్రాయి ప్రతిష్ట 3వ వార్షికోత్సవ సందర్భంగా ముత్యాలమ్మ గుడి బొడ్రాయిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన వార్షికోత్సవానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించారాని తెలిపారు ఆనందంతో పండగ వాతావరణాన్ని తెచ్చిన గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గునుకుల గోపాల్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు వేణు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి...!

## అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి...!!

## ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్ళే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, ఫ్లెక్సీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్ లు, అలాగే ప్రతి కంపార్ట్మెంట్ లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి, నీటి పన్ను వసూలు పక్కాగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**మిర్యాలగూడ, మార్చి 13 అక్షిత ప్రతినిధి :**



ప్రజలకు లే ఔట్ క్రమబద్దికరణపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులోజరిగిన అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ గురించి దరఖాస్తుదారులు మున్సిపాలిటీకి వస్తే అవగాహన ఉన్న అధికారిగాని సిబ్బందిని హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించి త్వరగా క్రమబద్దికరించాలని కోరారు. ఆస్తి, నీటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులో నీటి సరఫరా, పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని ఫిర్యాదులు రాకుండా చూడాలని వార్డు ఆఫీసర్లను ఆయన కోరారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం అందిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద మార్చి నెల ఒకటో తారీకు నుండి చౌక ధరల దుకానాలకు బియ్యం 50 శాతం మాత్రమే సరఫరా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజులు మాత్రమే బియ్యం ప్రజలకు అందలేదని ప్రస్తుతం అందిస్తున్నామని ఆయన తెలిపారు. నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో వేసవిలో తాగు నీటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ రోజే అదనపు కలెక్టర్ రావడంతో స్వాగతం పలికారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి.వెంకన్న టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య ఉన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా : యశ్వంత్ కొత్తకుర్మ

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**



:తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ బుధవారం రిలీస్ చేసిన పకటనలో తుర్కయంజాల్ కి చెందిన కొత్త కుర్మ యశ్వంత్ ని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కుర్మా యశ్వంత్ మాట్లాడుతూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు, ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి జీ గార్ల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు నా పై నమ్మకం తో నన్ను యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్టంలో యువత ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరేవిధంగా పని చేస్తానని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఏర్పడి 14 నెలల్లోనే సుమారుగా 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే నాకు ఈ యొక్క బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి మరొక్కసారి ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్ధంగా పని చేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : కైతాపురం జితేందర్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని హాఫీజ్ పేట్ కుమ్మర సంఘం అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ కోరారు. రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం హాఫీజ్ పేట్ గ్రామం, కుమ్మర బస్తీలో హాఫీజ్ పేట్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ కుమ్మర సంఘం నాయకులు సందపేట్ సత్తయ్య , కైతాపురం పాపయ్య , సందపేట్ సురేష్ , కైతాపురం కృష్ణ , సందపేట్ రాకేష్ , కైతాపురం కౌశిక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో 2 వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ ఆధ్వర్యంలో 13-03-25 నాడు 2 వ రోజు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలోజల్లా జనార్ధన్ రావుబిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వంగాల పిచ్చయ్య దీక్షకు మద్దతు మరియు సంఘీభావాన్ని ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేయకుండా కాలయాపన చేస్తూ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగ ఫలితాలను నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా చట్టం చేయాలని తెలుపుతూ అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టారాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు శాంతియుత పద్ధతిలో దీక్షలు చేస్తున్న సందర్భంగా పోలీసులు చేత విద్యార్థి నాయకులను దౌర్జన్యంగా అరెస్టు చేయించి దీక్షను భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో రేవంత్ రెడ్డి సర్కార్ తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం అన్నారు ఈ దీక్షలో కూర్చున్న వారు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతిదీ ఏపూరి రాజు మాదిగ , ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజ ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షుడు పెడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్యప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి కొండపల్లి జాను మాదిగ, ఎం ఎస్ పి అనంతగిరి మండల నాయకులు ఆకారం ఆకారపు కొండలు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పట్టణ నాయకులు గురునాథం, ఏపూరి శ్రీను, కుడుముల చింటూ, పాల్గొన్నారు.

# ఎండిన వరి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని... జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి జనగామ జిల్లాలో పంటల ఎనమరేషన్ చేపట్టాలి.... ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే జిల్లాలో రైతుల పంటలు ఎండిపోతున్న... పాలక కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఒకరిని ఒకరు నిందించుకోవడం కాకుండా కాకుండా అసెంబ్లీలో రైతాంగ సమస్యలపై చర్చించాలి... జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రైతుల పంట పొలాలు అన్నకుండా తాగు సాగునీరు అందించే విధంగా తక్షణం చర్యలకు పూనుకోవాలి లేకుంటే రైతాంగాన్ని సమీకరించి ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం... జనగామ జిల్లాకు ఈనెల 16న వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఎండుతున్న పంటలను ఎనమరేషన్ చేసి నష్టపరిహారం అందించుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశింస్తు స్పష్టమైన ప్రకటన చేయాలి.... తక్షణం జిల్లాలోని రిజర్వాయర్లను దేవాదుల నీటితో నింపి చెరువుకుంటలను నింపాలి పెండింగ్ లో ఉన్న కాలువల పనులను పూర్తి చేయాలి.... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి... సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

# పాలు పండ్లు పంపిణీ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో గురువారం రోజున జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు శాసనమండలి సభ్యురాలు ( ఎమ్మెల్సీ ) కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు బ్రెడ్ పంచడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని గురువారం రోజు సాయంత్రము ముస్లిం సోదరులకు జామియా మస్జీద్ లో ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాటు చేసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి రమేష్ చంద్ర , (ఐస్ క్రీమ్ రామ్ )మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఎండి మాజీద్, ఎండి అన్వర్, ఎం డి సలీం, మసి ఉర్ రెహమాన్ ఎండి యాకూబ్, జహంగీర్, గులాం, అనంతుల ఆంజనేయులు, రఘు, ఠాగూర్, సుల్తాన్, గోవింద్ రెడ్డి, సౌడా మహేష్, ఎండి ఫయాజ్, అరుణ్ యాదవ్, ఎండి ఆజం అలీ, రాజకుమార్ ఆర్, సోషల్ మీడియా ఇంచార్జి, జనగామ కన్సిట్యూన్సీ పాల్గొన్నారు.



# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి ని బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలి

**దళిత సమాజానికి కెసిఆర్ కేటీఆర్ క్షమాపణ చెప్పాలి**

**ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్**

**అక్షిత బ్యూరో :**



దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బియర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి బియర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు గురువారం రోజున అయన విలేకరులతో మాట్లాడుతూ దళిత స్పీకర్ ఉండడం సహించలేక అహంకారంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ ని అవమానించిన జగదీశ్ రెడ్డి దళిత సమాజానికి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎక్కడికక్కడ అడ్డుకొని ప్రత్యక్ష దాడుల కూడా వెనుకాడమని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దళితులని నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని, దళితులు ఉన్నత పదవులలో ఉండడాన్ని చూసి ఓర్వలేక, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ.. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని అన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యాచారం మండలం ప్రధాన కార్యదర్శిగా సపావట్ కిషన్ నాయక్ నియమాకం

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతిమతి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నగారి చేతుల మీదుగా సపావట్ కిషన్ నాయక్ యాచారం మండలం కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా నియమాక పత్రం గురువారం రోజు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నల్లవెల్లి గ్రామం మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సన్నాయిల శ్యాంసుందర్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు గొరిగే హరికిషన్ యాచారం మండలం ఎస్టీసెల్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్ యాచారం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పూజరి రాకేష్ నల్లవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనమోని జంగయ్య దేవ్ సింగ్ రాజేందర్ మాల్ నల్లవెల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.





# హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు

## -ఖమ్మం పోలీస్ కమిషనర్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ మున్నేరు రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

### మద్యం దుకాణాలు, బార్లు బంద్

హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు వైన్ షాపులు బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# టిబిఎన్ఆర్ కేఎస్ మండల అధ్యక్షుడిగా జెర్రీపోతుల రాజు ఏకగ్రీవ ఎన్నిక...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో టిబిఎన్ఆర్ కేఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కొమ్మ గళ్ళ కృష్ణ వహించగా... ముఖ్యఅతిథిగా టిబిఎన్ఆర్ కేస్ జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య పాల్గొని... మండల అధ్యక్షున్నిగా జెర్రిపోతుల రాజును ప్రకటించి... అనంతరం వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగాల కార్మికులు ఐక్యతతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని వెల్ఫేర్ బోర్డులో చైర్మన్ ను భవన నిర్మాణ కార్మికున్నే కేటాయించాలని... 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి 5,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని... ఈఎస్ఐ హాస్పటల్ సౌకర్యం కల్పించాలని... మీ సేవ ద్వారా లేబర్ కార్డులను అందిస్తున్న సేవలను నిలిపివేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన






మండల అధ్యక్షులు జెరిపోతుల రాజు మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి కార్మికునికి పేరుపేరునా కృతజ్ఞతలుతెలుపుతూ నాకు ఇచ్చినటువంటి ఈ పదవికి న్యాయం చేస్తానని భవన నిర్మాణ రంగంల అందరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, దామర బాల నర్సయ్య, వేములవాడ వెంకట చారి, మేడిపల్లి వెంకటేష్, మండలం ప్రధాన కార్యదర్శి తుడుం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కాసాల కరుణాకర్, గడ్డం అచ్చయ్య, బొడ్డు బాబు, ప్రచార కార్యదర్శులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, జెర్రిపోతుల అంజయ్య, దేవి కరుణాకర్, కోశాధికారి కుకుడాల పుల్లయ్య, కార్యదర్శులు, కొన్నే రాములు, నామోజు శ్రీనివాస్, కర్రె రవికుమార్, కార్యవర్గ సభ్యులు, గణేష్, కనకయ్య కుక్కుడాల పాండురంగం, మానపల్లి భూమయ, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతి భద్రతలు,ట్రాఫిక్ సమస్యలపై అదనపు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని లేఖ అందించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా,కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డిజిపి జితేందర్ ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు (కాకతీయ యూనివర్సిటీ సర్కిల్) పరిధిలో



ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు సంబదించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్, కేయూసి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తన లేఖలో పేర్కొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం, కోదాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. భారీ కేక్ కట్ చేసి కవిత కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణిగా అనేక పోరాటాలు చేసిన మహిళగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా మరుగున పడిన బతుకమ్మ పండుగకు పూర్వ వైభవాన్ని తెచ్చిన ఘనత కల్వకుంట్ల కవిత ది అని ఆయన గుర్తు చేశారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పార్లమెంట్ సభ్యురాలిగా తెలంగాణ వాయిస్ ని పార్లమెంట్ లో వినిపించి, నేడు ఎమ్మెల్సీగా శాసనమండలిలో ప్రజాసమస్యలపై తనదైన శైలిలో గళం వినిపిస్తున్నారని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని, నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ సంపెట ఉపేందర్, పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, షేక్ అబ్బుబకర్, జమ్ముల ప్రసాద్, చీమ శ్రీనివాసరావు, బచ్చులకూరి నాగరాజు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, జానీ ఆర్ట్స్, షేక్ ఖాజా మొయినుద్దీన్, షేక్ యూసఫ్, బొర్ర వంశీ, ఎం.డీ ఆసిఫ్, సిద్దెల రాంబాబు, గంధం శ్రీనివాస్, కలకొండ వెంకటనారాయణ, కుడుముల సైదులు, గడ్డం యేసు,వేముల వీరబాబు, రెడ్డెబోయిన నరేష్ యాదవ్, నవీన్, సిద్ధూనాయక్, దీపక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం కట్టపై మొల్ల మాంబ విగ్రహ ప్రతిష్ట

## విగ్రహ ధాత రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు ఆడాల గణేష్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు కవయిత్రి మొల్లమాంబ 585వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొల్ల మాంబ రామాయణం సాంస్కృతి భాష నుండి తెలుగులోకి అనువదించి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర సంఘం,పెద్దలు,నాయకులు, యువకులు, మహిళలు మొల్ల మాంబ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. మొల్ల మాంబ కుమ్మరుల కోసం ఒక్కరికే పాటు పడలేదని ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరి కోసం పాటు పడి పనిచేయడం జరిగింది అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో గత 12సంవత్సరాలనుండి అందరిని కోరగా ఇప్పుడు ఈ జయంతి వేడుకలకు ఇలాంటి అనువైన స్థలం దొరకడం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ముందుకు సజావుగా సాగిందని కొనియాడారు.కుమ్మరుల ఆడపడుచు మొల్ల విగ్రహ ధాత ఆడాల గణేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఖమ్మంలో ఘనంగా కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కుమ్మరి ఆడపడుచు తొలి తెలుగు కవయిత్రి కుమ్మర మొల్లమాంబ 585 వ జయంతి సంధర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో శనగరపు ఉపేందర్ నివాసంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేసవి తాపం ఉండటంతో ప్రజలకు మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డాక్టర్ పద్మ శ్రీ దరిపల్లి వనజీవి రామయ్య కార్పొరేటర్ కన్నం వైష్ణవి సంఘం గౌరవ సలహాదారుడు సిలివేరు జనార్దన్ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు జిల్లా ప్రధానకార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ యూత్ అధ్యక్షులు దరిపల్లి వీరబాబు కోశాధికారి చలిగంటి బిక్షం కొణిజర్ల మండల అధ్యక్షులు పరుశురాములు డాక్టర్ హేమవరపు మహేష్ డేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మీడియా ఎడిటింగ్ దరిపల్లి మహేష్ ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ బాణాల లక్ష్మణ్ నాళ్ళం సతీష్ గౌరవ సలహాదారు కుడారపు సూరిబాబు రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు మల్లెల బిక్షపతి గౌరవ సలహాదారులు మొగిలిచర్ల భద్రయ్య శనగారపు ఉపేందర్ ఊట్కూరు అంజి తదితరులు పాల్గొన్నారు.



# 17, 18న అంగన్వాడీల 48 గంటల సమ్మె

## సమ్మె నోటీస్ ఇచ్చిన యూనియన్

**మిర్యాలగూడ మార్చి 13 అక్షిత ప్రతినిధి :**

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17, 18 తేదీలలో 48 గంటల పాటు సమ్మె నిర్వహించనున్నారు ఈ సమ్మెకు సంబంధించిన నోటీసులు బుధవారం ఐసిడిఎస్పిఓ కార్యాలయంలో బిసి కవితకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) కార్యదర్శి బొందు పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తి లు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల ఒకటిన వేతనాలివ్వాలని, అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 2లక్షలు, ఆయాకు ఒక లక్ష, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలన్నారు. ఇందుకై ఈనెల 17, 18న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్వాడీలు సంఘాలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వయోవృద్ధులు, దివ్యాంగులకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని , వయోవృద్ధులు,దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ప్రజావాణికి రావడం, వారి సమస్యల పరిష్కారం కోసం క్యూ లైన్లలో నిలబడలేక పోవడం వంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వయోవృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారులను ప్రత్యేక ప్రజావాణి నిర్వహణకై ఇదివరకే ఆదేశించడమే కాకుండా, ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖ అధికారులు సైతం హాజరై అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణికి పిలిపించడం జరిగింది.గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సుమారు (49 )మంది వయోవృద్ధులు, దివ్యాంగులు వచ్చేసి వారి ఫిర్యాదుల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కొక్క ఫిర్యాదును పిర్యాదుదారు ఎదురుగానే క్షుణ్ణంగా పరిశీలించి ఆ పిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని అక్కడే ఫిర్యాదును పరిష్కరించాలని కోరడం జరిగింది. పై స్థాయిలో పరిష్కారం అయ్యే దరఖాస్తులపై దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరికొన్ని పరిష్కారం కానీ వాటిని పరిష్కారం కావని, కోర్టు లేదా ఇతర వేదికల ద్వారా పరిష్కారం కాగా మొదటిసారి నిర్వహించిన వయోవృద్ధులు ,దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, సదరం సర్టిఫికెట్ల దరఖాస్తులు



సమర్పించగా, వయోవృద్ధులు పోషణ కోసం దరఖాస్తులను సమర్పించారు. తమ పిల్లలు తమను చూడటం లేదని ,తమ బాగోగులను చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులను సమర్పించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి పోషణ బాగోగులను చూడకుండా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని కేసుల విషయంలో జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదులపై చట్టప్రచారం చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వయోవృద్ధుల సంఘం ,అలాగే దివ్యాంగుల సంఘం జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్.ఓ వై. అశోక్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఏ అధికారులు, తదితరులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

